# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సీఆర్డీఏ)

**కమిషనర్ కార్యాలయము**
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం
అమరావతి – 522237

**ప్రచురణార్థము**

**తేదీ:** 23.01.2026

అనుమతులు లేని క్వారీయింగ్‌ను ఎట్టి పరిస్థితులలోను ఉపేక్షించబోము: APCRDA కమిషనర్ కె.కన్నబాబు ఐ.ఏ.ఎస్.

పల్నాడు జిల్లా, అమరావతి మండలం, ఎండ్రాయి& కర్లపూడి గ్రామాలలో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా పట్టా మరియు అసైన్డ్ భూములలో అక్రమంగా క్వారీయింగ్ చేపట్టినట్లు APCRDA కమిషనర్ కె.కన్నబాబు ఐ.ఏ.ఎస్. గారి దృష్టికి వచ్చినది. ఈ విధంగా క్వారీయింగ్ చేపట్టడమే కాక అనుమతులు లేకుండా ఎక్సకవేటర్ల ద్వారా పెద్దఎత్తున మట్టి తరలిస్తున్నట్లు తెలియవచ్చింది. ఎండ్రాయిలో 47 ఎకరాల మేర, కర్లపూడిలో 28 ఎకరాలలో అనధికారిక క్వారీయింగ్ నిర్వహించినట్లు అధికారులు పరిశీలనలో వెల్లడైనది. అధికారుల పరిశీలనలో గతంలో ఈ భూములలో క్వారీయింగ్ చేపట్టినట్లు, తాజాగా కొన్ని భూములలో అనధికారక క్వారీయింగ్ ప్రారంభించినట్లు తెలియవచ్చింది. అదే విధంగా ఈ యొక్క భూముల నుంచి అక్రమ క్వారీయింగ్ ద్వారా లబ్ది పొంది తదనంతరం.. ల్యాండ్ పూలింగ్ కింద CRDAకి అందజేసి రిటర్నబుల్ ప్లాట్లు, వార్షిక కౌలు తదితర లబ్ధి పొందడానికి సదరు వ్యక్తులు యోచిస్తున్నట్లు అధికారుల దృష్టికి తెలియవచ్చింది.

APCRDA కమిషనర్ గారి ఆదేశాల మేరకు CRDA రెవిన్యూ & సర్వే శాఖల అధికారులు సదరు గ్రామాలలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా అనధికారిక క్వారీయింగ్‌లో తోడ్పడుతున్న వారితో ఎండ్రాయి గ్రామ సచివాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం APCRDA  ల్యాండ్స్ విభాగ అధికారులు, సత్తెనపల్లి ఆర్డీఓ GV రమణ కాంతరెడ్డి గారి సమక్షంలో జరిగినది. APCRDA రెవిన్యూ & సర్వే డిపార్ట్మెంట్ అధికారులు అనధికారిక క్వారీయింగ్ నిర్వహించేవారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. "ది మైన్స్ & మినరల్స్(డెవలప్మెంట్ & రెగ్యులేషన్) చట్టం, 1957"లోని సెక్షన్ 4 అనుసరించి గరిష్టంగా అయిదేళ్ల జైలు శిక్ష మరియు రూ.5 లక్షల జరిమానా(ఒక హెక్టారు మేర భూమిలో అనధికారిక క్వారీయింగ్) అలాగే "ఏపీ మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్, 1966" నిబంధన 26 ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలియచేయడమైనది. అదే విధంగా సదరు క్వారీయింగ్ నిర్వహించిన భూములను ల్యాండ్ పూలింగ్ కింద సేకరణకుగాను అంగీకరించడం జరగదని ఆ సమావేశానికి హాజరైనవారికి తెలియజేయడం జరిగినది. అనధికారిక క్వారీయింగ్ నిర్వహించిన ఈ యొక్క భూములు..పూలింగ్ కింద సేకరించే భూముల యొక్క నిర్ణీత ప్రమాణాలకు లోబడి ఉండవని తెలియజేయడమైనది. ఈ విధంగా అనుమతులు లేని క్వారీయింగ్ చేసే వ్యక్తులు, సంస్థలు, పట్టాదారులపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని APCRDA కమిషనర్ గారి స్పష్టమైన ఆదేశాలమేరకు హెచ్చరించడం జరిగినది.

సమావేశంలో APCRDA ల్యాండ్స్ విభాగం డైరెక్టర్(క్యాపిటల్ రీజియన్) B.L.చెన్నకేశవ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లలిత, రాజగోపాల్, గున్నయ్య, అమరావతి మండల తహసీల్దార్ డేనియల్, ఇతర రెవిన్యూ మరియు CRDA సిబ్బంది పాల్గొన్నారు.

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సీఆర్డీఏ**

# అసైన్డ్ భూముల్లో అక్రమ క్వారీయింగ్

- భూసమీకరణతో లబ్ధికి ప్రయత్నాలు
- సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు తనిఖీలో వెలుగులోకి
- చట్టపరమైన చర్యలకు రంగం సిద్ధం



**అమరావతి, ఆంధ్రప్రభ ప్రతినిధి**: రాజధాని ప్రాంత పరిధిలో అసైన్డ్ భూముల్లో అక్రమ తవ్వకాలతో పాటు భూ సమీకరణ పథకం కింద భూములిచ్చి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్న ముఠాకు సీఆర్డీఏ కమిషనర్ కే కన్నబాబు చెక్ పెట్టారు.. పల్నాడు జిల్లా, అమరావతి మండలం, ఎండ్రా యి.. కర్లపూడి గ్రామాల్లో ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా పట్టా.. అసైన్డ్ భూములలో అక్రమంగా క్వారీయింగ్ చేపట్టినట్లు సీఆర్డీఏ కమిషనర్ .కన్నబాబు దృష్టికి వచ్చింది. అక్రమ క్వారీయింగ్‌తో పాటు అనుమతులు లేకుండా ఎక్సకవేటర్ల ద్వారా పెద్దఎత్తున మట్టి తరలిస్తున్నట్లు సమాచారం అందింది. ఎండ్రాయిలో 47 ఎకరాల మేర, కర్లపూడిలో 28 ఎకరాలలో అనధికారిక క్వారీయింగ్ నిర్వహించినట్లు అధికారులు పరిశీలనలో వెల్లడైంది. అధికారుల పరిశీలనలో గతంలో ఈ భూములలో క్వారీయింగ్ చేపట్టినట్లు, తాజాగా కొన్ని భూములలో అనధికారక క్వారీయింగ్ ప్రారంభించినట్లు తెలియవచ్చింది. ఈ భూములనుంచి అక్రమక్వారీయింగ్‌తో లబ్ధిపొండంతో పాటు ల్యాండ్ పూలింగ్ కింద సీఆర్డీఏకు అందజేసి రిటర్నబుల్ ప్లాట్లు, వార్షిక కౌలు తదితరత్రా దండుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సీఆర్డీఏ కమిషనర్ ఆదేశాల మేరకు సీఆర్డీఏ, రెవిన్యూ, సర్వే శాఖల అధికారులు ఆయా గ్రామాలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా అనధికారిక క్వారీయింగ్‌లో తోడ్పడుతున్న వారితో ఎండ్రాయి గ్రామ సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సీఆర్డీఏ ల్యాండ్స్ విభాగ అధికారులు, సత్తెనపల్లి ఆర్డీఓ ఏ రమణ కాంతరెడ్డి సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో అనధికారిక క్వారీయింగ్ నిర్వహించేవారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ది మైన్స్ అండ్ మినరల్స్(డెవలప్మెంట్ రెగ్యులేషన్) చట్టం, 1957లోని సెక్షన్ 4 అనుసరించి గరిష్టంగా ఐదేళ్ల జైలు శిక్ష.. రూ.5 లక్షల జరిమానా(ఒక హెక్టారు మేర భూమిలో అనధికారిక క్వారీయింగ్) అలాగే నిబంధన 26 ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు స్పష్టం చేశారు. అక్రమ క్వారీయింగ్ నిర్వహించిన భూములను ల్యాండ్ పూలింగ్ కింద సేకరణకు అనుమతించేదిలేదని తేల్చి చెప్పారు. అనధికారిక క్వారీయింగ్ నిర్వహించిన భూములు..పూలింగ్ కింద సేకరించే భూముల నిర్ణీత ప్రమాణాలకు లోబడి ఉండవన్నారు. ఈ విధంగా అనుమతులు లేని క్వారీయింగ్ చేసే వ్యక్తులు, సంస్థలు, పట్టాదారులపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ కన్నబాబు హెచ్చరించారు. సమావేశంలో సీఆర్డీఏ ల్యాండ్స్ విభాగం డైరెక్టర్(క్యాపిటల్ రీజియన్) ఇ చెన్నకేశవ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లలిత, రాజగోపాల్, గున్నయ్య, అమరావతి మండల తహసీల్దార్ డేనియల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

24/01/2026 | Andhra Pradesh | Page : 8
Source : https://epaper.prabhanews.com